జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం 15-4-2025 పేజీలు : 10



# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి)

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయ సాధన దిశగా ప్రభుత్వం పని చేస్తోందని మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. కరీంనగర్ లోని కోర్టు చౌరస్తాలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ చౌరస్తాలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, వివిధ ప్రజాసంఘాల నాయకులు, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రతినిధులు, అధికారులు, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

వివరాలు లోపలి పేజీల్లో





## ఇల్లందకుంట జాతర జనసంద్రం....
## వైబోపేతంగా చంద్ర రథోత్సవం



- భక్తుల జయజయ ధ్వానాల మధ్య కదిలిన పెద్ద రథం - రాష్ట్ర నలుమూలల నుండి హాజరైన భక్తులు
- స్వామివారిని దర్శించుకున్న మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ - పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు
- పెరిగిన ఉష్ణోగ్రతలకు తగ్గిన భక్తులు - దర్శనాలకు ముమ్మరంగా ఏర్పాట్లు
- భక్తులకు ఉచితంగా వైద్యం, త్రాగునీరు ఏర్పాటు - ఒగ్గు డప్పు కళాకారుల విన్యాసాలు

ఇల్లందకుంట, ఏప్రిల్14( ప్రజా జ్యోతి):

అపర అయోధ్య ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి 11 నుండి సోమవారం సాయంత్రం 6 వరకు చంద్ర రథోత్సవం ఆలయ ప్రధాన అర్చకులు శేషం రామాచార్యులు సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు...చంద్ర రథం పై ఉత్సవమూర్తులను ఏర్పాటు చేయగా బుధవారం రాత్రి నుండి రాష్ట్ర నలుమూలల భక్తులు శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. భక్తులకు ఎండ దెబ్బ తగలకుండా విశాలమైన పాండలు ఏర్పాటు చేశారు.. క్యూ లైన్స్ లో ఇబ్బంది తలెత్తకుండా ఎప్పటికప్పుడు వాలేంటర్స్, పోలీస్ సిబ్బంది భక్తులకు సహకరించారు..పెరిగిన ఎండ తీవ్రత కి భయపడి భక్తులు రాత్రి సమయంలో ఎక్కువగా హాజరై మొక్కులు చెల్లించారు.. సుమారు 70వేల మంది భక్తులు హాజరయ్యారు.

మిగతా 10లో...

# అంబేద్కర్ అందరి వాడు-భావితరాలకు స్ఫూర్తి అంబేడ్కర్

**భారత సమాజాన్ని నిరంతరం నడిపిస్తున్న మహాశక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్**

**భారత రాజ్యాంగ వాస్తు శిల్పి డాక్టర్ బీఆర్ అంబేద్కర్**

**తెలంగాణా రాష్ట్ర ఆవిర్భానికి స్ఫూర్తి అంబేద్కర్ రాజ్యాంగం**



**చొప్పదండి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలంలోని గ్రామాల్లో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాలలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పాల్గొని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులుఅర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశల్లో అయిన మాట్లాడుతూప్రపంచ మేధావి డా: బి ఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం అని అన్నారు.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందనీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి స్ఫూర్తి అంబేద్కర్ రాజ్యాంగం అని అన్నారు.ఈ రోజున అన్ని వర్గాల ప్రజలు సమానంగా ఫలాలు అనుభవిస్తున్నారంటే అది అంబేద్కర్రాసినటువంటి రాజ్యాంగం ద్వారానేనని అన్నారు. సమాజంలోని అన్నివర్గాల ప్రజల కోసం కులాలకు, మతాలకు అతీతంగా రాజ్యాంగాన్ని అందించిన మహానుబావుడు అంబేద్కర్ అనివారికొనియాడారు. కేసీఆర్ పాలనలోదాదాపు 146 కోట్లతో అంబేద్కర్ విగ్రహాన్ని తెలంగాణ సర్కార్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మించింది.మొత్తం 11.7 ఎకరాల స్థలంలో అంబేడ్కర్ స్మృతివనంలో ఈ విగ్రహం ఏర్పాటు చేశారు. విగ్రహం చుట్టూ 2.93 ఎకరాల్లోల్యాండ్ స్కేపింగ్, గ్రీనరీ ఏర్పాటు చేశారు. విగ్రహం కింది భాగంలో అంబేడ్కర్ ఫొటో గ్యాలరీ, మ్యూజియం, ఆడియో విజువల్ గది ఏర్పాటు చేశారు. సచివాలయానికి డా.బి ఆర్ అంబేద్కర్ పేరు పెట్టి చరిత్ర లో నిలిచి పోయారన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

**జగిత్యాల టౌన్, ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి):** సోమవారం రోజు అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని తాసిల్ చౌరస్తా లో గల అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం ఏదైనా ఉంది అంటే అది భారత రాజ్యాంగం అని అన్నారు.భారతదేశంలోని ప్రజలందరూ స్వేచ్ఛ వాయువు పీల్చుకుంటురంటే, తమ హక్కులను పొందుతున్నారంటే అది కేవలం బాబా సాహెబ్ అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగం వల్లే సాధ్యమైందని అన్నారు. అంబేద్కర్ అందరివాడని ఈ కులానికో మతానికి చెందిన వాడు కాదని భారతదేశంలో భగవంతుని ఎలా ఆరాధిస్తారో అంబేద్కర్ ని కూడా అలాగే ఆరాధిస్తారని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణను సాధించి, అంబేద్కర్ ఆశయాలు కనుగుణంగా 10 సంవత్సరాల పాలను కొనసాగించారు అని అన్నారు.కెసిఆర్ నాయకత్వంలో



హైదరాబాద్ నడిబొడ్డున 125 అడుగుల అతిపెద్ద విగ్రహాన్ని ఆవిష్కరిస్తే, ఇప్పుడు ఉన్న ఈ ప్రభుత్వం దాన్ని తాళం వేసి బంధించి కనీసం అంబేద్కర్ జయంతి రోజైనా దాన్ని తెరిచి వారికి పూలమాలవేసి నివాళులర్పించలని అన్నారు.ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని తుంగలో తొక్కినట్టు వ్యవహరిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి మాజీ కౌన్సిలర్ శివ కేసరి బాబు,మాజీ జడ్పీటీసీ మహేష్ జగిత్యాల రూరల్ అర్బన్ మండల అధ్యక్షులు ఆనందరావు తుమ్మ గంగాధర్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు బిఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల విజయవంత నిర్వహణకు కృతజ్ఞతలుగా జిల్లా ఎస్పీకి సత్కారం



**జగిత్యాల బ్యూరో,ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి):** కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా, శాంతియుతంగా నిర్వహించబడిన సందర్భంగా, ఈ ఉత్సవాల నిర్వహణకు అవసరమైన భద్రతా ఏర్పాట్లను సమర్థవంతంగా చేపట్టిన జిల్లా పోలీస్ శాఖకు కృతజ్ఞతగా, ఆలయ ఈవో శ్రీకాంత్ రావు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శ్రీకాంత్ రావు మాట్లాడుతూ.. జయంతి ఉత్సవాల రోజులలో భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, భద్రతతో కూడిన శాంతియుత వాతావరణంలో దర్శనం చేసుకునేలా చర్యలు తీసుకున్న పోలీస్ శాఖకు మనఃపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జయంతి సందర్భంగా వేలాది మంది భక్తులు హాజరయ్యారు. ఈ ఉత్సవాలు ప్రశాంతంగా పూర్తయ్యేందుకు సహకరించిన హనుమాన్ మాల విరమణ భక్తులకు, ప్రజలకు, పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు. ఇతర జిల్లాల నుంచి సాయం చేసిన పోలీసు బృందాల సహకారం, క్షేత్రస్థాయిలో పనిచేసిన జగిత్యాల జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది వల్లే ఈ ఉత్సవాలు విజయవంతంగా జరిగాయి అన్నారు. అదే విధంగా భవిష్యత్తులో నిర్వహించబోయే పండుగలు, కార్యక్రమాల సందర్భాలలో కూడా పోలీసు శాఖ తరపున పూర్తిస్థాయి భద్రతా ఏర్పాట్లకు ముందుంటామని తెలిపారు.

# అంతిమ యాత్రలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**కొనరావుపేట: ఏప్రిల్.14(ప్రజా జ్యోతి):**మండల లోని వెంకటరావుపేట



గ్రామానికి చెందిన సింగిల్ విండో మాజీ చైర్మన్ కేతిరెడ్డి లక్ష్మారెడ్డి (59)గుండెపోటుతో మృతి చెందగా విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి అంతిమయాత్రలో పాల్గొని వారి భౌతికాయానికి నివాళులు అర్పించారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.

# ఇల్లందకుంటలో భక్తులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

**ఇల్లందకుంట,ఏప్రిల్14(ప్రజాజ్యోతి):**ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి



బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం చంద్ర రథోత్సవం దర్శించుకునే భక్తులకు మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ చేసినట్లు బిజెపి మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి తెలిపారు..ఈ సందర్భంగా రమణ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ 5వేల మజ్జిగ ప్యాకెట్స్ పంపించగా బిజెపి నాయకులు కార్యకర్తలు దర్శనానికి వచ్చిన భక్తులకు క్యూలైన్ లలో పంపిణీ చేసినట్లు తెలిపారు..ఈ కార్యక్రమం లో జమ్మికుంట మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, కంకణాల రవీందర్ రెడ్డి, ఎండీ షఫీ, అబ్బిడి తిరుపతి రెడ్డి, బొమ్మిడి శ్రీధర్ రెడ్డి, రావుల విజయ్ బాబు, మురహరి గోపాల్,ఉప్పు దుర్గయ్య, కొక్కుల దేవేందర్,జంగం సమ్మయ్య, చదువు సాయిరెడ్డి,వలసాని సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపూర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**సుల్తానాబాద్ ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను సోమవారం సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ కొత్తపేట అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విగ్రహం వద్ద ఘన నివాళులు అర్పించారు ముఖ్య అతిథులుగా గ్రామ మాజీ ఎంపీటీసీ మండల రమేష్ పొన్నం చంద్రమౌళి మాజీ సర్పంచ్ గుడుగుల సతీష్ దేవేందర్ రావు తోపాటు వివిధ ప్రజా పతినిధులు పాల్గొన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మండల రమేష్ గుడుగుల సతీష్ మాట్లాడుతూ. భారత రాజ్యాంగ రచనలో కీలక పాత్ర పోషించి, దళితులు ఇతర అణగారిన వర్గాల హక్కుల కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన డాక్టర్ అంబేద్కర్ భారత సమాజానికి అందించిన సహకారం ఎనలేనిదాని.సమానత్వం సామాజిక న్యాయం అనే ఆయన విలువలను నిలబెట్టాలని కోరారు సమాజంలోని అంటరానితన్నాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎలిగేటి సదానందం ఆకుల రాజయ్య గాలి పెల్లి రాజమల్లు కల్లెపెల్లి శంకర్ చంద్రయ్య రమేష్ శంకర్ రాజయ్య నంబయ్య శ్రవణ్ మహేందర్ దేవేందర్ దుర్గ రాజ్ మహేష్ వినోద్ రాకేష్ రాకేష్ పృధ్విరాజ్ తిరుపతి రవి అనిల్ కనకయ్య ఓదెలు దుర్గ స్వామి రాజమల్లు లవయ్య తో పటు పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు అంబేద్కర్ కాలనీ ప్రజలు అధికారులు పలువురు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా బాలనాగమ్మ నాటక ప్రదర్శన

**కోనరావుపేట:ఏప్రిల్.14(ప్రజాజ్యోతి:**
)మండలం లోని కనగర్తి గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి రెడ్డిసంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన చిరుతల బాలనాగమ్మ నాటకప్రదర్శన ఆకట్టుకుంది. గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసినకార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ అనుపాటి బాపురెడ్డి, సిండ్ ప్రారంబించారు. ఈసందర్భంగావారుమాట్లాడుతూఅంతరించిపోతున్నరంగస్థనాటకప్రదర్శనలు,కళలనుకాపాడేందుకు చేస్తున్న ప్రయత్నం అభినందనీయమైందన్నారు. ఎఐబాలనాగమ్మ ఇతివృత్తంతో చేసిన ఈ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కాసర్ల మల్లారెడ్డి, బెంద్రం శ్రీనివాస్ రెడ్డి,




పోగులురవీంద్రరెడ్డి, కళాకారులు పాల్గొన్నారు.

# బొగ్గు గనుల పై ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**గోదావరిఖని , ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):**
సింగరేణి బొగ్గు గనుల పై రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.జియం కార్యలయ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద,ఆర్జీవన్ లోని జిడికే 1,2,2ఏ,ఓసిపి5,ఓసిపి,11 ఇంక్లైన్ తో పాటు అన్ని గనులు,డిపార్ట్ మెంట్ లలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.జిఎం ఆఫీస్ కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్,సింగరేణి అర్జీ1 జిఎం డి.లలిత్ కుమార్,ఆర్జి1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్,యస్.సి,యస్.టి ఎంప్లాయ్ వేల్ఫేర్ అసోషియేషన్స్నాయకులుహాజరైఅంబేద్కర్విగ్రహానికి పూలమాలలువేసిశ్రద్ధాంజలిఘటించారు.జెండాఆవిష్కరించారు. అంతకుముందు గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుండి జిఎం కార్యాలయం వరకు మహిళా డప్పు కళాకారులు కోలాటం బృందం,డిజే తో భారీ ర్యాలి నిర్వహించారు.ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ అంబేద్కర్ తన జీవిత ఆశయ సాధనలో చిన్నప్పటి నుండి ఎంతో వివక్షకు గురయ్యారని,అంగ్లేయుల పాలనలో ఉన్నత విద్యను అభ్యసించి భావి తరాల భవిష్యత్తు కోసం తిరుగులేని భారత రాజ్యంగాన్ని రచించి ప్రపంచ దేశాలకే ఆదర్శప్రాయంగా నిలిచారని తెలిపారు.భారత దేశంలోని వివిధ మతాలు,వర్గాలు, కుల వ్యవస్థలు చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా దేశ ప్రజలందరు ఒక్షించారు.అణగారిన వర్గాలకు అశజ్యోతీగా రాజ్యంగాన్ని రచించి దానిని అమలు చేసిన గొప్ప మహానీయుడని కొనియాడారు.సింగరేణి అర్జీ1 డిజి.ఎం పర్సనల్ డి.కిరణ్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటియుసి సెంట్రల్ సెక్రటరి



కే. స్వామి, సిఏంఒఏఐ ప్రసిడెంట్ దామోదర్ రావు,యస్.సి లైజన్ ఆఫీసర్ దొంత వెంకటేశ్వర్లు,యస్.టి లైజన్ ఆఫీసర్ తేజావత్ సురేష్,యస్.సి,బిసి లైజన్ ఆఫీసర్ పెరుమాళ్ళ శ్రీనివాస్,యస్.సిఅండ్ యస్.టి అసోషియోషన్ సెంట్రల్ ఉపాధ్యక్షులు జనగామ నర్సయ్య,సింగరేణి కాలరీస్ యస్.సిఅండ్ యస్.టి ఉద్యోగస్తుల వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ ఆరేపల్లి హరీష్,జైపాల్ జాదవ్,తిరుపతి,బిసి అసోసియేషన్ ప్రసిడెంట్ వసంత్ కుమార్,బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోషం,ఇంచార్జ్ ఎస్.ఓ.టు జిఎం సాయి ప్రసాద్,ఇతర అధికారులు ఏసిఎంఓ డా.అంబికా,డిజిఎం ఏరియా వర్క్ షాప్ జితేందర్ సింగ్,ఎస్.సి. సివిల్ వర ప్రసాద్,ఏరియా సెక్యూరిటి అధికారి వీరా రెడ్డి,సీనియర్ పి.ఓ హనుమంత రావు పాల్గోన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**కోనరావుపేట:ఏప్రిల్.14(ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంతోపాటు కనగర్తి గ్రామాలలో 134వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బాలాజీ మాజీ జెడ్పిటిసి సెస్ వైస్ చైర్మన్ తిరుపతి ఎస్సై ప్రశాంత్ అన్నపూర్ణ రామచంద్రం గోపాల్ గొట్టే రుక్మిణి రవీందర సంఘం అధ్యక్షుడు సింగం పరుశురాం, ఉపాధ్యక్షుడు కురుకుట్ల బాలకిషన్, **ప్రధాన కార్యదర్శి పులి ప్రసాద్.** కోశాధికారి **బత్తుల రవి.** పులి గోవర్ధన్, గొట్టే నరసయ్య, మాదం తిరుపతి, మాదం దేవయ్య, పులి ప్రకాష్, ప్రవీణ్ కుమార్, కు రుకుంట్ల సురేష్,



సింగం నాగరాజు, మాదం రత్నాకర్, నాంపల్లి, కు రుకుంట్ల రాజశేఖర్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 14:**
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు మహిళలు డ్రెస్ కోడ్ ధరించి ప్రధాన రహదారుల గుండా కోలాటాల పాటలతో ఊరేగించిన తీరు సూపర్ లను ఆకట్టుకున్నాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఇటీవల పబ్లిక్ పాస్ స్యూటర్ గా నియామకమైన సీనియర్ న్యాయవాది స్మర కిషోర్ ను సభలో ఘనంగా శాలువా పూలమాలలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల కన్వీనర్ కాసర్ల సాంబశివరావు చెవుల రాజయ్య నక్క రమేష్ మర్రి రాజనర్సు గీ సరాజయ్య మాదాసి



నారాయణ దుస్సా రాజు మ్యాదరి మధు బందెల లక్ష్మి కోట సదానందం ఈ ఆట రాధా మాదాసి సరోజన దుస్స పద్మ మాదాసి సువర్ణ సౌందర్య మాల మహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోతారం అంబేద్కర్ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 134 జయంతి వేడుకలు



**జగిత్యాల రూరల్,ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి):**
జగిత్యాల జిల్లా మల్యాల మండలం పోతారం గ్రామంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం రోజున డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా పోతారం గ్రామం అంబేద్కర్ యువసేన ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కట్కూరి రవీందర్ కార్యదర్శి గజ్జల భూమయ్య, కట్కూరి సుజిత్,కట్కూరి నాగార్జున్, కట్కూరి ప్రణయ్, బెజ్జంకి రాజశేఖర్ తదితరులు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ను భారతరత్నతో గౌరవించింది బిజెపి

**చొప్పదండి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చొప్పదండి బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు .కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చెపూరి సత్యనారాయణ



మాట్లాడుతూ అంబేద్కర్ ను భారతరత్నతో సత్కరించింది కేవలం బిజెపి పార్టీ మాత్రమేనని, దళితుల పట్ల పథకాల రూపంలో అనేక నూతన ఉరవడికి దళిత అభ్యున్నతికి అనేక పథకాలను రచించడం జరిగిందని పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ లేకుంటే నేను ప్రధానమంత్రి అయ్యే అవకాశం ఉండకపోయేది అని ప్రశంసించారు .బాబాసాహెబ్ పార్లమెంటులో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించిన సేవలను గుర్తు తెచ్చుకున్నారు. దేశంలోని మధ్యతరగతి ప్రజలలో పేద ప్రజలలో ఉన్నటువంటి మెజారిటీ ప్రజలు దళితులకు మహిళలకు బిజెపి ప్రభుత్వం అండగా నిలుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ కుమార్ ,నాయకులు మంచి కట్ల మల్లేష్ , జిట్టా కుమార్, చల్లా అనూష్, వడ్లూరి సుధాకర్, శులువ సంతోష్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# కాల్వ శ్రీరాంపూర్ మండలంలో ఘనంగా అంబేద్కర్ 134

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 14:**కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు కూనారం మీర్జంపేట్ మల్యాల పెద్ద రాతుపల్లి తదితర గ్రామాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జన్మదిన వేడుకలను సోమవారం రోజున ఘనంగా



నిర్వహించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు దేశ ప్రజలకు చేసిన సేవలను పలువురు కొనియాడారు మాస్టర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఇటీవల ఎంపికైన దంతనపల్లి స్వామిని శాలువాలతో ఘనంగా సత్కరించారుఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ బిజెపి పార్టీ కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గూడెపు జనార్దన్ రెడ్డి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అంబాల రాజేందర్ మాస్టర్ సంఘం జిల్లా అధ్యక్షుడు దంతనపల్లి ధర్మయ్య వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ రాజమల్లు మాజీ ఎంపిటిసి మొగిలి సదానందం మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ మాజీ వైస్ ఎంపీపీ జూకంటి శిరీష అనిల్ కుమార్ ఆర్ ఐనిహారిక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేణసదయ్య వివిధ గ్రామల వివిధ పార్టీల నాయకులు కుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**- రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ కృషి**

**- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు . ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

**సుల్తానాబాద్ ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి ):** అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఎంపీ గడ్డం వంశీకృష్ణలు సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బీ.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని స్థానిక తెలంగాణ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి వివిధ సంఘాల నాయకుల ప్రజాప్రతినిధులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు.అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారత పౌరుల రక్షణ కోసం బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు కాంగ్రెస్ ముందుంటుందని అన్నారు. ఇందులో భాగంగా రాహుల్ గాంధీ ఆద్వర్యంలో దేశ వ్యాప్తంగా రాజ్యాంగ పరిరక్షణకు పాదయాత్రలు చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత తీసుకోవాలని కోరారు. ఎస్సీ రిజర్వేషన్లు అమలుకు జీఓ జారీ చేసి రాష్ట్రం దేశంలోనే తెలంగాణ మొదటిదని పేర్కొన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఉన్న కూడలినీ మరింతగా అభివృద్ధి చేసి వాటికి అంబేద్కర్ కూడలిగా నామకరణం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినూపాల ప్రకాష్ రావు, , శ్రీగిరి శ్రీనివాస్, లతోపాటు వివిధ సంఘాలకు చెందిన నాయకులు, అధికారులు, మాజీ కౌన్సిలర్లు , ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ వాదులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**అంబేద్కర్ ఆశయాలు గొప్పవి మాజీ ఎమ్మెల్యే దాసరిః**

అంబేద్కర్ ఆశయాలు గొప్పవని వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు మర్చిపోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలాజీ రావు, పారుపల్లి గుణవతి, సూరశాం, దయాకర్ తాళ్లపల్లి మనోజ్ గౌడ్, ల తో పాటు టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.ఏబీవీపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఏబీవీపీ నాయకులు ప్రవీణ్ పెద్ద సంఖ్యల విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రామచంద్రరావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో దివ్యదర్శనరావు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మమ్మదినియాజ్, ఎంఈఓ ఆరపల్లి రాజయ్య తోపాటు, మండలంలోని వివిధ గ్రామాలలో అంబేద్కర్ కమిటీ సభ్యులు తాజా మాజీ ప్రజాప్రతినిధులు బిజెపి నాయకులు తదితరులు అంబేద్కర్ కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# అంబేద్కర్‌కి ఘనంగా నివాళులర్పించిన జగిత్యాల బీసీ సంక్షేమ సంఘం నాయకులు

**జగిత్యాల ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):** ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పించారు. భారతదేశంలో రాజ్యాంగం ఉన్నంతవరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు మనవెంటే ఉంటారని అన్నారు. వారి జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మరించుకుంటూ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి జయతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమం ను ఉద్దేశించి వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం, హక్కుల కోసం పోరాడేందుకు మనలో స్ఫూర్తిని నింపిన మహానేత జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అనుమల్ల సంజయ్ సామ్రాట్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతీ ఒక్కరు ముందుకు రావాలి

**మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అవార్డు గ్రహీత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ ముందుండాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దిన్ పాష అన్నారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ పార్కులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ మేధావిగా అంబేద్కర్ గుర్తింపు పొందారన్నారు. సమాజంలో కుల వివక్ష నశించి ప్రతి ఒక్కరూ సమానంగా ఉండేందుకు నిరంతరం కృషి చేశారన్నారు. అంబేద్కర్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు.



ఆయన రచించిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి ప్రతి ఒక్కరూ ముందు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ యమ్ సి డైరెక్టర్ సంగు గంగాధర్,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతీ,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్, ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ కుమార్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

**విగ్రహ దాత తిప్పారపు సంపత్**

**సైదాపూర్ : ప్రజా జ్యోతి ఏప్రిల్ 14:**సైదాపూర్ మండలంలోని అమ్మన గుర్తి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా టి పి సి సి ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ మాట్లాడుతూ... ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగం అని, భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించారని అన్నారు. బడుగు బలహీన వర్గాల తో పాటు మహిళలకు ఓటు హక్కు కల్పించిన ఘనత బిఆర్ అంబేద్కర్ దేనని ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ యువత ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కదిరె రమేష్, ప్రధాన కార్యదర్శి తిప్పారపు రఘుపతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్యక్తి కాదు ప్రపంచ దేశాలు గర్వించిన శక్తి

**ఎస్సీ ఎస్టీ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 14:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్యక్తి కాదని ప్రపంచ దేశాలు గర్వించిన శక్తి అని ఎస్సీ ఎస్టీ జర్నలిస్టు అసోసియేషన్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్ అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ జన్మదిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం మల్లేష్ జర్నలిస్టులు బందెల శ్రీనివాస్ జిలకర రమేష్ రామ గళ్ళ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# అగ్నిప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలే ఆయుధం

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్**




**జగిత్యాల బ్యూరో,ఏప్రిల్ 14,(ప్రజాజ్యోతి):** అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,వాటి నివారణ గురించి అవగాహనను పెంపొందించేందుకు తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ వారు రూపొందించిన ప్రత్యేక ప్రచార పోస్టర్‌ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ పోలీస్ ప్రదాన కార్యాలయ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఫైర్ సేఫ్టీ పై అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరం అని చిన్నపాటి అప్రమత్తత వల్ల పెద్ద ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్య వంతులు చేయడమే ఈ వారోత్సవాలు యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు.ఈ పోస్టర్‌లో అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర సమయంలో ప్రజలు అనుసరించాల్సిన చర్యలు, మరియు ఫైర్ సర్వీస్ అంబులెన్స్, సిబ్బంది సమాచారం చక్కగా చూపించబడిందఅని అన్నారు. ప్రజలు ఏదైనా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు వెంటనే 101 కి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఓ కృష్ణకాంత్, ఎల్ఎఫ్ రవీందర్, జి.మదు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి



**జగిత్యాల ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగంతోనే అందరికీ సమన్యాయం,సమాజంలోని సామాజిక అసమానతలను తొలగించి, అణగారిన వర్గాలకు సమన్యాయం అందించాలనే లక్ష్యంతో అంబేద్కర్ గారు భారత రాజ్యాంగంలో అనేక అంశాలకు చోటు కల్పించారని శ్రావణి పేర్కొన్నారు. భారత రాజ్యాంగ రూప కల్పనలో ఆయన చేసిన కృషికి దేశ ప్రజలు ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉంటారని ఆమె తెలిపారు. కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్,బీజేపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నలువాల తిరుపతి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి, పట్టణ %బాజ% మోర్చా అధ్యక్షులు నక్క జీవన్, జగిత్యాల పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, జగిత్యాల పట్టణ ఇంచార్జ్ మ్యాదరి అశోక్, పట్టణ మాజీ అధ్యక్షులు వీరభద్ర అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు గాదాసు రాజేందర్, సింగం పద్మ, పట్టణ కిషన్ మోర్చా అధ్యక్షులు ముద్దం రాము, జున్ను రవీందర్,కుర్మా రమేష్, చేన్నడి మధురిమ, భానుప పట్టణ పదాధికారులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయి సేవా సమితి వారిచే చలివేంద్రం ప్రారంభం



**జగిత్యాల ప్రతినిధి,ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి):** సోమవారం నాడు ఉదయం 10.30 గంటలకు స్థానిక కొత్త బస్టాండ్ యందు "చలివేంద్రం(ఉచిత మినరల్ వాటర్ పంపిణీ)" సత్య సాయి సేవా సమితి జగిత్యాల శాఖ వారి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది.ఇట్టి చలివేంద్రాన్ని సత్యసాయి సంస్థ కన్వీనర్ శ్రీ బట్టు రాజేందర్ మరియు ఆర్టీసీ డిపో మేనేజర్ కల్పన ప్రారంభించారు. తదుపరి సేవాదళ్ సభ్యులచే ప్రయాణీకులకు మరియు ఆర్టీసీ స్టాఫ్ కి చల్లని మినరల్ వాటర్ అందించారు. సత్యసాయి సంస్థ ద్వారా సామాన్య ప్రజల దాహాన్ని తీర్చే ఇంతటి చక్కని సేవా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని, ఈ కార్యక్రమ నిర్వాహకులైన సత్యసాయి సంస్థ సభ్యులను ఆర్టీసీ డిపో మేనేజర్ కల్పన అలాగే స్టాఫ్ అందరూ అభినందనలు తెలియ చేయడం జరిగింది.సత్యసాయి సంస్థ కన్వీనర్ బట్టు రాజేందర్ మాట్లాడుతూ భక్తులందరి సహకారంతో సోమవారం రోజు నుండి 2 నెలల పాటు ఈ ఎండ కాలమును దృష్టిలో ఉంచుకొని ప్రతిరోజు ఉచితంగా మినరల్ వాటర్ అందించడం జరుగుతుందని అన్నారు, ప్రయాణికులు మరియు ఇతరులు మినరల్ వాటర్ బాటిల్ ఒక్కొక్కటి 20 రూపాయలు పెట్టి బయట కొనుక్కొనే బదులు ఈ ఉచిత సేవను వినియోగించుకొని వారి దాహార్తి ని తీర్చుకోవాలని తెలిపారు. అలాగే అందరి సౌలభ్యం కొరకు ఈ సారి నూతనంగా స్టీల్ షెడ్ తయారు చేయించడం జరిగిందని, సోమవారం రోజు నూతన షెడ్ కి పూజ పుణ్యవచన కార్యక్రమములు నిర్వహించి సేవకు అంకితం చేయడం జరిగింది అని బట్టు రాజేందర్ తెలిపారు.అలాగే ఈ వేసవిలో వివిధ దీనజన సేవలు నిర్వహిస్తామని ముఖ్యంగా మండే ఎండలో చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్న వారికి పెద్ద గొడుగులు , చిన్న గొడుగులు , చెప్పులు , తల టోపీలు , బట్టర్ మిల్క్ వంటి తదితర వాటి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు , ఇట్టి అన్ని సేవలకు సహకరిస్తున్న భక్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు. మేము వారిని అడగగానే ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి స్థలాన్ని కేటాయించినందుకు మాకు స్థలాన్ని కేటాయించినందుకు కల్పనకు ఆర్టీసీ డిపో మేనేజర్ కల్పనకు ప్రత్యేక ధన్యవాదాలు మా సేవా సంస్థ ద్వారా తెలియజేస్తున్నాం. అలాగే ఆ సత్య సాయి అనుగ్రహము ఉండాలని కోరుకుంటున్నాము.ఈ సేవా కార్యక్రమంలో సత్యసాయి సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్, చిటుమల్ల లక్ష్మీనారాయణ, గుండ రాజశేఖర్, కొత్త ప్రతాప్, అర్వపేల్లి ఆనంద్, రాచకొండ విద్యాధర్, తాటిపర్తి దశరథ రెడ్డి , ఠాకూర్ నారాయణ్ సింగ్ , పిప్పరి రాజేందర్, వూటూరి భాస్కర్ , వూరడి ఆనందం, మోటూరి శంకర్, వూటూరి నాగరాజు, సామ సునీల్, గణపతి నరేందర్, కొత్త లక్ష్మీనారాయణ, బొడ్ల లక్ష్మణ్, కటకం చంద్రమోహన్,అమిరిశెట్టి ప్రభు,కట్కూరి మల్లేశం,గందె శ్రీకాంత్, మహిళా సభ్యులు,ఆర్టీసీ డిపో మేనేజర్ కల్పన , ఎస్ఎం లక్ష్మణ్ స్టాఫ్ కూడా పాల్గొనడం జరిగింది.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన బీసీ సంఘం నాయకులు.**

**అంబేద్కర్ ఆశయ సాధనకు అందరు కృషి చేయాలిబీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్**



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను భవిష్యత్ తరాలకు పరిచయం చేయాలని ఆయన అడుగుజాడల్లో నడవాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా కోర్టు చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ మేధావి,భారతరత్న, ఆర్థిక, సామాజిక తత్వవేత్త భారతదేశానికి దశ దిశ చూపిన మార్గదర్శి అని తెలిపారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బహుజనులకు సామాజిక న్యాయం అందించాలని పరితపించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు.ఆనాటి కాలంలో కుల వివక్షను నిర్మూలించడానికి అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు ఈరోజు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల ఆ రాజ్యాంగ ఫలాలు అట్టడుగు స్థాయి వరకు వెళ్లి ఆర్థికంగా,సామాజికంగా అభివృద్ధి చెందడానికి ఎంతగానో తోడ్పడుతున్నాయి అన్నారు.భవిష్యత్ తరాలకు అంబేద్కర్ సిద్ధాంతాలను, ఆశయాలను తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్ మండల అధ్యక్షులు బెల్లం నరేందర్ బీసీ యూత్ విభాగం జిల్లా నాయకులు నార్ల శ్రీకాంత్ అశ్విత్ గౌడ్ కొలనూరు భార్గవ్ చారి బీసీ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

# రైతు నేస్తం కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే



**చొప్పదండి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):** చొప్పదండి లోని రైతు వేదికలో సోమవారం జరిగిన రైతు నేస్తం కార్యక్రమానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ గుంటి మల్లయ్య, మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజానపురం చందు, కాంగ్రెస్ నాయకులు గుర్రం రాజేందర్ రెడ్డి, కడారి శంకర్, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుంటి స్వరూప శ్యామ్, ఏ ఈ ఓ లు, రైతులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు



**జగిత్యాల ప్రతినిధి,ఏప్రిల్ 14,(ప్రజాజ్యోతి):** డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 134 జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సమానత్వం, న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయము.

# జేసీ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు



**మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి:**భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా ఎస్సీ ఎస్టీ, కోరుట్ల నియోజకవర్గం జేసీ ఆధ్వర్యంలో మెట్ పల్లి లో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బర్ల సాయన్న, బడే లక్ష్మణ్ ఉపాధ్యక్షులు, బాల్క శంకర్ రావు ఉపాధ్యక్షులు, మేకల హన్మాండ్లు జనరల్ సెక్రెటరీ, చంద్రయ్య,సురేందర్, బర్ల ప్రదీప్, కురుమ దేవయ్య, ఎస్సీ, ఎస్టి ,సభ్యులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళులు



**మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి:**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్రావు బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని. టీ పీసీసీ నాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల దేశంలో రిజర్వేషన్ల అమలు ప్రక్రియతో సామాన్యుడు రాజ్యాధికారం , విద్యా ,ఉద్యోగ ప్రాధాన్యత లభించింది అని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో సోమిడి శేఖర్,సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు గంగోనీ బాలయ్య, ఆరో పేట కాంగ్రెస్ నాయకులు పుడుకరపు ఈశ్వర్ రెడ్డి, ముగ్గు గణేష్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆటోకు హార్వెస్టర్ డీ కొట్టి కూలి మృతి మరొకరికి గాయాలు



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 14:**కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన దాసరి కనకమ్మ 56 సంవత్సరాలు అనే వృద్ధురాలు మరో కొంతమంది కూలీలతో కలిసి ఆటోలో భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెంకట్రావు పల్లె గ్రామంలో గల సీడ్ వారిలో కల్తులు కోసేందుకు సుమారు మూడు గంటలకు ఆటోలు వెళ్తున్నారు ఆటోను హార్వెస్టర్ డీ కొట్టడంతో దాసరి కనకమ్మ అక్కడికక్కడే మృతి చెందగా రావుల వసంతకు కాలుకు తీవ్ర గాయం అయింది చికిత్స నిమిత్తం గాయాల పాలైన ఆమెను 108 వాహనం ద్వారా పరకాల ఆసుపత్రికి తరలించారు కనుక మృతితో గ్రామములో విషాద ఛాయలు అలుముకున్నాయి మృతురాలిని చూడడానికి గ్రామస్తులు తాండోపతండాలుగా తరలి వెళ్తున్నారు.

## భావితరాలకు ఆదర్శప్రాయుడు డా.బి.ఆర్ అంబేద్కర్

**-మండల వ్యాప్తంగా ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**

**-ఊరూరా అంబేద్కర్ కు ఘన నివాళి**

**-జైభీమ్ నినాదాలతో మార్మోగిన పల్లెలు**

**-పలు చోట్ల బైక్ ర్యాలీలు**

**-జోరుగా రాజ్యాంగ నిర్మాత విగ్రహావిష్కరణ**

**-పూల మాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**కొడిమ్యాల,ఏప్రిల్ 14,(ప్రజాజ్యోతి):**ప్రపంచ మేధావి..నవభారత వైతాళికుడు..భావితరాలకు ఆదర్శప్రాయుడు..సమున్నత విజ్ఞాన మూర్తి..బడుగుల దీప్తి..అణగారిన వర్గాల ఆశాజ్యోతి..నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు కొడిమ్యాల మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా జరిగాయి.వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,పలు పార్టీల నేతలు,అధికారులు,అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఊరూరా పండుగ వాతావరణం తలపించగా జైభీమ్ నినాదాలతో పల్లెలు మార్మోగాయి.పలుచోట్ల యువకులు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.కోనాపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.సమాజంలో అసమానతలు రూపుమాపి సమసమాజ స్థాపన కోసం,అణిచివేయబడిన అణగారిన వర్గాల కోసం అలుపెరగని పోరాటం చేసిన ప్రపంచ మేధావి అంబేద్కర్ అని ఆయన కీర్తిని పలువురు కొనియాడారు. వివిధ పార్టీల నాయకులు,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రమేష్,ఎంపీడీఓ స్వరూప,ప్యాక్స్ ఛైర్మెన్ మేనేని రాజనర్సింగరావు,ఏయంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి,నాయకులు ఎలగుర్తి రవీందర్,చిలివేరి నారాయణ,పర్లపల్లి ప్రసాద్,సురుగు శ్రీనివాస్,గోల్కొండ రాజు,అంతడుపుల జలెందర్ తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండిలో ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**చొప్పదండి, ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):**
డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతోత్సవ వేడుకలను చొప్పదండిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి మండల అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి అరవింద్ సభాధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని విద్య ద్వారా రాజకీయంగా, ఆర్థికంగా సమ సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కడారి గంగరాజు, పట్టణ అధ్యక్షుడు వడ్లూరి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యేలు బొడిగే శోభ, సుంకే రవిశంకర్, కొండగట్టు జయంతోత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస రెడ్డి, చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ చొప్పదండి మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గుర్రం నీరజ, మాజీ జడ్పిటిసి మాచర్ల సౌజన్య – వినయ్, మాజీ కౌన్సిలర్లు దండే జమున – కృష్ణ నలుమాచు జ్యోతి– రామకృష్ణ , పెరుమండ్ల మానస –గంగయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి ,చొప్పదండి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, బిజెపి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్, మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు , నేషనల్ అంబేద్కర్ అవార్డు గ్రహీత సముద్రాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచనలు ప్రపంచానికి స్ఫూర్తిదాయకం

**అంబేద్కర్ ఆశయ సాధన దిశగా ప్రభుత్వ పాలన- సబండ వర్గాలకు సంక్షేమ పథకాలు**

**కరీంనగర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ధ్యాన కేంద్రం- మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ**

**ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు**





**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి):**
భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయ సాధన దిశగా ప్రభుత్వం పని చేస్తోందని మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.కరీంనగర్ లోని కోర్టు చౌరస్తాలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ చౌరస్తాలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, వివిధ ప్రజాసంఘాల నాయకులు, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రతినిధులు, అధికారులు, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఇక్కడ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే కొవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాన్ని తమ ప్రభుత్వం నెరవేరుస్తున్నదని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంక్షేమ పథకాలు అందడం కోసం అనేక చట్టాలను రూపొందిస్తున్నామని తెలిపారు. సామాజిక సాధికారత దిశగా ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపడుతోందని తెలిపారు. ఇందులో భాగంగానే అంబేద్కర్ స్టడీ సర్కిల్ ద్వారా యువతకు వివిధ పోటీ పరీక్షల్లో శిక్షణ ఇప్పిస్తున్నామని తెలిపారు. సివిల్ సర్వీసెస్ లో మెయిన్స్ కి అర్హత సాధించిన వారికి లక్ష రూపాయల ఉపకార వేతనం అందజేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. 30 సంవత్సరాల పోరాట ఫలితం ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అంబేద్కర్ జయంతి రోజున అమలు చేయడం గొప్ప విషయమని అన్నారు. భూ సమస్యల పరిష్కారానికి, కబ్జాల నియంత్రణకు ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని అంబేద్కర్ జయంతి రోజున అమలు చేయడం మరో మంచి విషయమని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీల సంక్షేమానికి రాజీవ్ యువ వికాసం ద్వారా ఉపాధి కల్పించనున్నామని తెలిపారు. ఎం.ఎస్.ఎం.ఈ ల ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ యువత చిన్న, మధ్యతరహా పరిశ్రమలు నెలకొల్పుకునేందుకు ప్రోత్సహిస్తున్నామని అన్నారు.అంబేద్కర్ రచించిన అనేక పుస్తకాలను చదువుకునేందుకు, ఆయన ఆలోచనలను, బోధనలను స్మరించుకునేందుకు కరీంనగర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ధ్యాన కేంద్రాన్ని నిర్మిస్తామని తెలిపారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించాలన్న ఉద్దేశంతో అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. ఆయన చూపిన బాటలో పయనించాలని సూచించారు. అంబేద్కర్ కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకొని భావితరాలు ముందుకు వెళ్లాలని సూచించారు. కుల మత వర్ణ లింగ భేదాలను చదువు ద్వారానే రూపుమాపవచ్చన్న అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించాలని తెలిపారు.అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో భారతదేశం పేరును నిలిచిపోయేలా చేసిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. భారత భవిష్యత్తును ముందుగా ఆలోచించి ఆయన రాసిన పుస్తకాలు భవిష్యత్తు తరాలకు ఎన్నో మార్గాలు చూపాయని తెలిపారు. అంబేద్కర్ లక్ష్యం ముందుకు తీసుకెళ్లేందుకు, ఎస్సీ ఎస్టీలు బీసీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. రాజీవ్ యువ వికాసం, సన్న బియ్యం పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా ఎక్కువ మంది ఎస్సీ ఎస్టీ, బీసీలు లబ్ధి పొందుతారని తెలిపారు.మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి మాట్లాడుతూ 70 సంవత్సరాల తర్వాత కూడా దేశ పౌరులంతా ఐక్యంగా ఉన్నారంటే అందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచనలే కారణమని అన్నారు. భారతదేశానికి సరిపోయే విధంగా మంచి ఆలోచనలను రాజ్యాంగంలో పొందుపరిచారని అన్నారు. ఆయన ఆలోచనలు భవిష్యత్ తరాలు అనుసరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి పవన్ కుమార్, పలువురు ప్రజా సంఘాల నేతలు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏపీజీబీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి):**
అఖిల భారతీయ గ్రాహక్ పంచాయతీ (ఏపీజీబీ) కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున డాక్టర్. బి ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సామాజిక కార్యకర్త కల్లెపు పరుశురాం మాట్లాడుతూ ప్రతి ఏటా ఏప్రిల్ 14న దేశ వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి నీ పండుగలా నిర్వహిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగం రచించే సందర్భంలో అంబేద్కర్ ఎన్నో అవరోధాల ను ఎదుర్కొని గొప్పనైన రాజ్యాంగాన్ని దేశానికిఅందించారని పేర్కొన్నారు. కులతత్వం, మత్తతత్వం, అంటరానితనం లేకుండా భారత్ ను వసుదైక కుటుంబంగా చూడాలనన్న అంబేద్కర్ కలలు సాకారం చేసే దశగా నేటి యువత కార్యాచరణ చేసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ముఖ్య అతిథి ఏపీజీపి స్వర్ణ జయంతి ఉత్సవ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నం మల్లయ్య గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ను ప్రజా అవసరాలకు కాకుండా తమ రాజకీయ అవసరాలకు అనుగుణంగా పార్టీలు మార్పులు చేస్తూ సమాజాన్నివిచ్ఛిన్నంచేశాయన్నారు. ఇప్పుడిప్పుడే ఆ తప్పులను సరిచేస్తూ నేటి ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించిందని , ఆ దిశలోనే సవరణలు చేపడుతూ, దేశాన్ని ప్రపంచంలో ముందు వరుసలో నిలిపే ప్రయత్నం చేస్తుందన్నారు. రాజ్యాంగం రచన సమయంలో రాజ్యంగా కమిటీ ఎదుర్కొన్న సవాళ్లపైన చర్చ జరుగాలని ,వాటిని నేటి తరం ముందు ఉంచాలని తెలిపారు. ఈ కారిక్రమంలో ఏ బి జి పి బాద్యులు నాగమల్ల సురేష్, సురభి శ్రీధర్, చిరురాలా రామ్ మోహన్, రాపర్తి శ్రీనివాస్,దిడిగే సంతోష్,బొడ్ల శ్రీరాములు,గడప శ్యామ్,సాయి కృష్ణ రెడ్డి,వొళ్లాలా చంద్రశేకర్, ప్రవీణ్, కొత్తకొండ ఓదెలు, జనార్దన్,సత్యనారాయణ, రాజేందర్, చింతల సంపత్, విష్ణు వర్ధన్, శివ ప్రసాద్, పొద్దుటూరి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## బహుజనుల ఆశాజ్యోతి అంబేద్కర్ జయంతి వేడుకలు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్

**ఇల్లందకుంట,ఏప్రిల్14( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా పెద్ది కుమార్ మాట్లాడుతూ.. సమానత్వానికి శిల్పి, రాజ్యాంగానికి నేత, బహుజనుల ఆశాజ్యోతి అంబేద్కర్ అని,పౌరుని నైతికాభివృద్దే నిజమైన దేశాభివృద్ధి అని చాటిన మహామేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి అంబేద్కర్ అన్నారు.. ఈ కార్యక్రమంలో గూడపు సారంగపాణి, ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, పెద్ది శివకుమార్, కనుమల్ల సంపత్, కనుమల్ల రామకృష్ణ, ఎక్కటి సంజీవరెడ్డి, జిల్లెల సందీప్ రెడ్డి, వంగ రామకృష్ణ, మేష రాజయ్య, బండి మల్లయ్య,అన్నారపు సాయి, గూడెపు ఓదెలు, మనసాని రవి, ఆరే రమేష్ రెడ్డి, కోడం శ్రీనివాస్, మ్యాడిద తిరుపతిరెడ్డి, కురిమిండ్ల చిరంజీవి, రేణికుంట్ల రవీందర్,భోగం చిరంజీవి, గంధం రవీందర్ పసునూటి అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ యువ వికాస్ పథకం లో దళిత గిరిజన జర్నలిస్టులకు ప్రత్యేకంగా రుణాలు కేటాయించాలి

### అంబేద్కర్ ఆ శయాల ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

### అంబేద్కర్ జయంతి వేడుకల్లో

### తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి), ఏప్రిల్ 14:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకంలో దళిత గిరిజన జర్నలిస్టులకు ప్రత్యేకంగా రుణాలను కేటాయించాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తొలిసారిగా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 34వ జయంతి ఉత్సవాల్లో భాగంగా సోమవారం తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దపెల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బందెల రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకం పేరుతో బ్యాంకు లింకేజ్ ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నట్లుగా తెలిపారు. అయితే ఆర్థికంగా వెనుకబడిన దళిత గిరిజన జర్నలిస్టులకు ఉపాధి కల్పించేందుకు ఆర్థిక సహాయం అందించే విధంగా రాజీవ్ యువ వికాస్ పథకంలో ప్రత్యేకంగా పథకాలను కేటాయించి రుణాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత, గిరిజన జర్నలిస్టులు రాజకీయాలు ఇతర సమస్యలపై వార్తలు రాస్తున్నప్పటికీ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దళిత గిరిజనులకు అందించే విధంగా వార్తలు రాయాలని, దళితులు గిరిజనుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని అన్నారు. అప్పుడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలు ముందుకు సాగుతాయని అన్నారు. ప్రతి ఒక్క దళిత గిరిజన జర్నలిస్టు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు తమ వంతుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళితులు గిరిజనులు వెనుకబడిన తరగతుల అభ్యున్నతి కోసం వారి చైతన్యం కోసం మూకు నాయక్ పత్రిక స్థాపించి ఆయన ఆలోచనలను ప్రజలలోకి తీసుకువెళ్లి చైతన్యం చేశారని, అదేవిధంగా దళిత గిరిజన జర్నలిస్టులు కూడా ఏ పత్రికలు ఛానల్లో పని చేసినప్పటికీ దళిత గిరిజనుల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం హక్కుల సాధన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చేరేసే విధంగా వార్తలు రాసి అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం మల్లేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ జిలకర రమేష్, జిల్లా నాయకులు సీనియర్ జర్నలిస్టు బందెల శ్రీనివాస్, రాగ మల్ల సురేష్ పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు

### సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల నగేష్

**ఎన్టిపిసి(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్అంబేద్కర్ అందరివాడని, ఆయన్ని కేవలం ఒక కులానికో ఒక మతానికి అన్వయించకూడదని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల నగేష్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం, సమతా సైనిక దళ్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు హాజరై అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ జన్మదినం పండుగలా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఎల్లప్పుడూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని తెలిపారు. చిన్న వాళ్ళ నుంచి పెద్ద వాళ్ళ వరకు అందరికీ అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాయకుడు.చిన్న వాళ్ల నుండి ముసలివార్ల వరకు ఆయన ప్రతి ఒక్కరికి స్ఫూర్తిని ఇచ్చాడు, అంబేద్కర్ జయంతి నాడు ఏ రంగానికి సెలవు ఇచ్చిన పాఠశాలలకు మాత్రం సెలవు ఇవ్వకుండా పాఠశాలలు నడపడం వల్ల విద్యార్థులకు విద్యాసముపార్జన జరుగుతుందన్నారు. దీనివల్ల ఎంతోకొంత విషయ పరిజ్ఞానం విద్యార్థులకు అందుతుందన్నారు. ఆయన జయంతి నాడు ఆయా పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు అంబేద్కర్ యొక్క బాల్య, జీవిత చరిత్ర విద్య కోసం ఆయన పరితపించిన తీరు ప్రతి ఒక్క విద్యార్థి గ్రహిస్తాడు అని తెలిపారు, అంబేద్కర్ తన చిన్నతనం నుండి ఎన్నో చిత్కారాలను అవమానాలను ఎదుర్కొన్నారని. అయినా కూడా మొక్కవోని దీక్షతో పట్టుదలతో అనుకున్నది సాధించి మనందరి చీకటి బ్రతుకుల్లో వెలుగులు నింపి అందరికీ స్ఫూర్తి ప్రదాత అయ్యారని తెలిపారు. విద్య అనేది ఉద్యోగానికి కొలమానం కాదని, విద్య వల్ల జ్ఞాన సంపాదన జరుగుతుంది కాబట్టి ప్రతి ఒక్కరు చదువుకున్నప్పుడే జ్ఞానం పొందేందుకు సాధ్యమవుతుందన్నారు. డాక్టర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని, ఆయన ఎవరు చదవనని పుస్తకాలు చదివి తన ఇంటిని గ్రంథాలయంగా మార్చిన గొప్ప నాయకుడని అన్నారు. లండన్



యూనివర్సిటీకొలంబియాయూనివర్సిటీలలో చదివి పట్టభద్రుడయ్యారని,. ఆయన తన విద్యాభ్యాసంలో 18 డిగ్రీలను పూర్తి చేశారని తెలిపారు. అందుకేప్రపంచం అంబేద్కర్ ని గ్రామ జ్యోతిగా కొనియాడుతున్నదన్నారు. మన దేశ పౌరులు కావడం నిజంగా మన అందరి అదృష్టంగా భావించాలని, స్త్రీల అభ్యున్నతి కోసం సమానత్వం కోసం ఆయన రాజ్యాంగ సభలో హిందూ కోడ్ బిల్లును ప్రవేశపెట్టి సభ్యులు అడిగినా అనేక ప్రశ్నలకు సమాధానం చెప్పి మహిళా హక్కుల కోసం కృషి చేశారని తెలిపారు.. ఆయన చేసిన కృషికి మహిళలందరూ నేడు స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవిస్తూ అన్నీ రంగాలలో దూసుకుపోతున్నారన్నారు. ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఆయుధంగా అందించారని, ఆయనకు ఆజన్మాంతం మనమంతా రుణపడి ఉంటామని, మనం ఏమి ఇచ్చినా కూడా ఆ మహానుభావుని రుణం తీర్చుకోలేనిమని, అందుకే కనీసం ఆయన యొక్క జయంతి, వర్ధంతి నాడైనా గ్రామాల్లో మానవత విలువలను పెంచేందుకు బలగం సినిమా ప్రదర్శించిన మాదిరిగా అంబేద్కర్ గారి చిత్రాన్ని ప్రదర్శించాలని కోరారు. వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ సంఘం నాయకులు, సమతా సైనిక దళ్ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు. టి అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### - కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**చిగురుమామిడి ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత,పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఆశయా సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అందేమేకల పరశురాములు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి,ఎస్సై శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్,డీసీసీ అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ,జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్,మండల మహిళా అధ్యక్షురాలు పోలు స్వప్న,మండల ప్రధాన కార్యదర్శి పూల లచ్చి రెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయిన వేణు,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి షాబుద్దీన్,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొబ్బల బాబు,సీనియర్ నాయకులు వంగర మల్లేశం,ఎనగందుల లక్ష్మణ్ ,మిట్టపల్లి ఆదర్శ్,దొబ్బల బిక్షపతి,కాత తిరుపతి,వంగ కనుకయ్య,గాదపాక సునీల్,బొయిని వంశీకృష్ణ, కవంపల్లి సంజీవ్,సందబోయిన సంపత్,కవ్వంపెల్లి సంజీవ్,దోమ తిరుపతి,మైలారం సునీల్ దొబ్బల బాబు,కోనేటి రాములు,బాలకృష్ణ చారి,జిల్లెల్ల రమేష్,చింటూ, వంశీ, తదితరులు పాల్గొన్నారు.



## స్పందన అనాథ ఆశ్రమం లో అంబేడ్కర్ జయంతి వేడుకలు

**జమ్మికుంట, ఏప్రిల్14 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి రాచపల్లి సాగర్ అధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.. జమ్మికుంట మోత్కులగూడెం చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహనికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.. అనంతరం మండలం లోని స్పందన ఆనాథ ఆశ్రమంలో అక్కడ ఉన్నటువంటి పిల్లలతోని కేక్ కట్ చేపించి తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులతో పండ్లు పంపిణీ చేయడం జరిగింది... అనంతరం స్థానిక స్పందన ఫౌండేషన్ లో రక్తదానం చేసిన రాచపల్లి సాగర్ గారు మరియు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు.. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పుల్యాల నరేష్, జిల్లా




ఉపాధ్యక్షులు పొడెటి వేణు, జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్ మండల నాయకులు కొలుగురి రవీందర్,కవ్వంపెల్లి నవీన్, రాచపల్లి రజినికుమార్, అంబాల అరుణ్, రాసపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజల సంక్షేమ ఎజెండాగా ప్రజా ప్రభుత్వ పాలన

**రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు**

**రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలి**

**మంథని పట్టణంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు**

**101 కోట్ల 90 లక్షల రూపాయల రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు**

**మంథని/పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), ఏప్రిల్-14:** రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజల సంక్షేమ ఎజెండాగా ప్రజా ప్రభుత్వ పాలన సాగిస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి మంథని లో పలు గ్రామాలకు రొడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు అభివృద్ధి పనులు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని అన్నారు. భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం మేరకు పేదల సంక్షేమమే ప్రధాన అజెండాగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మంథని పట్టణం పరిసర ప్రాంతాల్లో రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించామని అన్నారు. ఎక్లాస్ పూర్ నుంచి ఖమ్మం పల్లి రహదారి పునరుద్ధరణ పనులను 11 కోట్ల 90 లక్షలతో, ఖమ్మం పల్లి నుంచి ఓడేడు వరకు 15 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులను 30 కోట్లతో, మంథని నుంచి ఓడెడు వరకు 19 కిలో మీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులను 60 కోట్లతో చేపట్టడం జరిగిందని అన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారం, సులభంగా వాహన మూమెంట్ ఉండేలా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. రోడ్డు నిర్మాణ పనులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. పగుళ్ల గుట్టలో దేవాలయ దర్శనానికి అనేక ప్రాంతాల నుంచి భక్తులు వస్తున్నారని, వారికి సౌకర్యంగా ఉండే విధంగా 2 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణం పనులు, విద్యుత్ లైన్ పనులు పూర్తి చేసుకున్నామని మంత్రి తెలిపారు. నాణ్యతలో ఎటువంటి లోపం లేకుండా రోడ్డు నిర్మాణ పనులు జరగాలని, దీనిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, ఒకసారి రోడ్డు వేస్తే 15 సంవత్సరాల వరకు ఎటువంటి సమస్య రావద్దని మంత్రి సూచించారు. ప్రపంతంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం ఆవిర్భవించడంలో బీఆర్ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. అట్టడుగు వర్గాలలో జన్మించి ప్రపంచ మేధావిగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఎదిగారని, స్వాతంత్రం వచ్చిన తరువాత మన దేశానికి రాజ్యాంగం రచించడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో మన రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తుందని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తి కాపాడాలని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలని తమ పార్టీ, ప్రభుత్వం విధానంగా పని చేస్తుందని అన్నారు. సమగ్ర వర్గాల అభివృద్ధి ధ్యేయంగా, అందర్నీ కలిపి మందుకు తీసుకువెళ్లాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. దశాబ్దాల కాలంగా పెండింగ్ ఉన్న ఎస్సీ వర్గీకరణ అంశం తమ ప్రభుత్వం పూర్తి చేసిందని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ఉమ్మడి రాష్ట్ర పాలనలో మొట్టమొదటిసారిగా రాజ్యాంగ స్ఫూర్తితో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ప్రవేశ పెట్టామని అన్నారు. దళిత వర్గాలకే కాకుండా బడుగు బలహీన



వర్గాలకు పేదలకు సమన్యాయం జరగాలని ఆలోచించిన వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని, ఆయన స్ఫూర్తి ప్రజలలోకి తీసుకుని వెళ్లే విధంగా మన నాయకుడు పోరాటం చేస్తున్నారని మంత్రి గుర్తు చేశారు. మంథని పట్టణంలో కోటి రూపాయలు ఖర్చు చేస్తూ అన్ని హంగులతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడతామని, వీటిలో ఒక చిన్న గ్రంథాలయం స్టడీ సర్కిల్ ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటావని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించామని, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా, సన్న బియ్యం సరఫరా. వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, 15 రోజులలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపడతామని మంత్రి తెలిపారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 కోట్లతో ఇండియా గురుకులాల నిర్మాణం చేపట్టామని అన్నారు. సోమన్ పల్లి వద్ద 200 కోట్లతో చేపట్టిన యంగ్ ఇండియా గురుకుల పాఠశాల పనులు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులు తాలు కట్టింగ్ తో ఇబ్బందులు పడితే మన ప్రజా ప్రభుత్వం కట్టింగ్ కు స్వస్తి పలికి సన్న రకం వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు.25 లక్షల 65 వేల మంది రైతులకు 20 వేల 681 కోట్ల రూపాయల 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం పండించిన ధాన్యానికి 1800 కోట్ల బోనస్ అందించామని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీ విడుదల చేస్తుందని అన్నారు. అనంతరం మంథని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఆర్ అండ్ బి ఎస్. ఇ. కిషన్ రావు,ఈ ఈ భావ్ సింగ్ , ఆర్డీవో సురేష్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం కమిషనరేట్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), ఏప్రిల్ 14:** భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకోని కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషిని మరువలేనిదని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. దీర్ఘదృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని



రూపొందించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అంబేద్కర్ జీవితం నుండి ప్రేరణ పొంది, రాజ్యాంగంలో పొందుపరచబడిన సమానత్వం, స్వేచ్ఛ మరియు సోదరభావం యొక్క విలువలను నిలబెట్టడానికి వారిని ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోవాలని, అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల కోసం జీవితకాలం పోరాడిన దార్శనికుడు అంబేద్కర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి,సిసి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ఆశయ సాధన దిశగా మనమంతా కృషి చేయాలి

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

**ప్రపంచ మేధావి భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్**

**విద్య ద్వారా జీవితంలో ఉన్నత స్థాయి సాధ్యం**

**బస్టాండ్ చౌరస్తా ను అంబేద్కర్ కూడలిగా నామకరణం చేయాలి**

**దసరా నాటికి పెద్దపల్లిలో బస్సు డిపో ప్రారంభానికి కృషి**

**9 మంది కులాంతర వివాహం చేసుకున్న జంటలకు ప్రోత్సాహకం క్రింద 22.5 లక్షల పంపిణీ**

**అంబేడ్కర్ 134వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఏప్రిల్ -14:** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బీఆర్. అంబేద్కర్ ఆశ యాల సాధన కోసం మన మంతా కృషి చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు తెలిపారు. సోమవారం రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతినీ పురస్కరించుకొని బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మేల్యే చింతకుంట విజయ రమణా రావు పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసి, అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల లు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, ప్రపంచంలోని 102 దేశాల వ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని, ఇంత గొప్పగా జయంతి వేడుకలు జరుపుకుంటున్న మహనీయుడు అంబేద్కర్ మాత్రమేనని, ప్రతి ఊరు ప్రతి వాడలో , పల్లె పట్టణం అనే తేడా లేకుండా గొప్పగా జయంతి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. 1950 జనవరి 26న రాజ్యాంగ ఆమోదం పొంది గణతంత్ర దేశంగా ఆవిర్భవించిందని, ఎస్సీ ఎస్టీ బీసీలకు, మహిళలకు, కులాలకు మతాలకు అతీతంగా ఓటు హక్కు అంబేద్కర్ కల్పించారని తెలిపారు. అంబేద్కర్ దూర దృష్టితో అనేక సమస్యలను పరిష్కారం చూపుతూ రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నామని అన్నారు. పార్లమెంటులో కూడా అంబేద్కర్ ను పాలక పక్షాలు అవమానించేలా వ్యాఖ్యలు చేయడం విచారకరమని అన్నారు.దేశ స్వాతంత్ర్య ఉద్యమం లో, రాజకీయ రంగంలో, సామాజిక వేత్త , విద్యావేత్తగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రత్యేక ముద్ర వేశారని అన్నారు. అంబేద్కర్ చిన్నతనం నుంచి అనేక అవమానాలు ఎదుర్కొన్నారని, సమాజంలో ఉన్న కుల వివక్ష, హెచ్చుతగ్గులు తొలగించాలనే ఆశయంతొ ఆయన పోరాడారని అన్నారు. అంబేద్కర్ చిన్నతనం నుంచి విద్య ప్రాముఖ్యతను గుర్తించి గొప్ప చదువులు చదివారని, విదేశాల్లో అంబేద్కర్ మేధస్సుకు చాలా గొప్ప పదవులు, అవకాశాలు వచ్చినప్పటికీ భారత దేశంలో ఉన్న వెనుకబాటుతనం, అంటరానితనం తొలగించాలనే ఉద్దేశంతో అంబేద్కర్ తన జ్ఞానాన్ని దేశ అభివృద్ధి కోసం, బడుగు బలహీన వర్గాల జీవితంలో మార్పు తీసుకొని రావడానికి ఉపయోగించారని ఎమ్మెల్యే తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆధారంగానే తాము నేడు పదవులు అనుభవిస్తున్నామని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. భారత దేశంలో నూతన రాష్ట్రాల ఏర్పాటుకు అనుకూలంగా రాజ్యాంగం రచించారని, అసెంబ్లీ తీర్మానం వ్యతిరేకంగా రాష్ట్ర ఏర్పాటు హక్కు కేంద్రం చేతిలో పెట్టారు కాబట్టి మన రాష్ట్రం వచ్చిందని అన్నారు.పెద్దపల్లిలోని బస్టాండ్ చౌరస్తా ను అంబేద్కర్ కూడలిగా నామకరణం చేయాలని ఎమ్మెల్యే ప్రతిపాదించారు. దసరా నాటికి పెద్దపల్లి బస్సు డిపో పనులు పూర్తి చేసి ప్రారంభించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. అంతకుముందు సమావేశంలో వివిధ సంఘాల నాయకులు, అధికారులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటి చైర్ పర్సన్ స్వరూప, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి వినోద్ కుమార్, జిల్లా అధికారులు, టి.ఎన్.జి.ఓ. జిల్లా అధ్యక్షుడు బొంకూరీ శంకర్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు, వివిధ దళిత సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందకుంట జాతర జనసంద్రం....

# వైభోపేతంగా చంద్ర రథోత్సవం

- భక్తుల జయజయ ధ్వానాల మధ్య కదిలిన పెద్ద రథం - రాష్ట్ర నలుమూలల నుండి హాజరైన భక్తులు
- స్వామివారిని దర్శించుకున్న మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు
- పెరిగిన ఉష్ణోగ్రతలకు తగ్గిన భక్తులు - దర్శనాలకు ముమ్మరంగా ఏర్పాట్లు
- భక్తులకు ఉచితంగా వైద్యం, త్రాగునీరు ఏర్పాటు - ఒగ్గు డప్పు కళాకారుల విన్యాసాలు





**ఇల్లందకుంట, ఏప్రిల్14( ప్రజా జ్యోతి):** అపర అయోధ్య ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి 11 నుండి సోమవారం సాయంత్రం 6 వరకు చంద్ర రథోత్సవం ఆలయ ప్రధాన అర్చకులు శేషం రామాచార్యులు సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు...చంద్ర రథం పై ఉత్సవమూర్తులను ఏర్పాటు చేయగా బుధవారం రాత్రి నుండి రాష్ట్ర నలుమూలల భక్తులు శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. భక్తులకు ఎండ దెబ్బ తగలకుండా విశాలమైన పాండలు ఏర్పాటు చేశారు.. క్యూ లైన్స్ లో ఇబ్బంది తలెత్తకుండా ఎప్పటికప్పుడు వాలేంటర్స్, పోలీస్ సిబ్బంది భక్తులకు సహకరించారు..పెరిగిన ఎండ తీవ్రత కి భయపడి భక్తులు రాత్రి సమయంలో ఎక్కువగా హాజరై మొక్కులు చెల్లించారు.. సుమారు 70వేల మంది భక్తులు హాజరయ్యారు.. భక్తులకు ప్రాథమిక చికిత్స నిమిత్తం ఇల్లందకుంట ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ తులసీదాసు వైద్య సిబ్బంది తో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు.. అలయకమిటి సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు, అలయనిర్వహక అధికారి సుధాకర్ ఏర్పాటు చేసిన త్రాగునీరు భక్తులకు అందించారు..ఒగ్గు డప్పు కళాకారులకు డప్పు చప్పులతో వివిధ రకాల కళ ప్రదర్శన చేశారు.. అనంతరం సోమవారం సాయంత్రం 5:30 నిమిషాలకు భక్తుల జయ జయ ధ్వనుల మధ్య చంద్ర రథోత్సవం ఆలయ ప్రాంగణం చుట్టూ ప్రదక్షిణ గా భక్తుల జై శ్రీరామ్... రామలక్ష్మణ జానకి... జై బోలో హనుమాన్ కి.. అంటూ నామస్మరణ చేస్తూ రథాన్ని పెద్ద పెద్ద తాడుల సహాయంతో భక్తులు సహస్త్రాలతో లాగుతూ రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు... ఉత్సవాన్ని వీక్షించేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు...

**ఇల్లందకుంటలో భక్తులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ :**

ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం చంద్ర రథోత్సవం దర్శించుకునే భక్తులకు మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ చేసినట్లు బిజెపి మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి తెలిపారు..ఈ సందర్భంగా రమణ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ 5వేల మజ్జిగ ప్యాకెట్స్ పంపించగా బిజెపి నాయకులు కార్యకర్తలు దర్శనానికి వచ్చిన భక్తులకు క్యూలైన్ లలో పంపిణీ చేసినట్లు తెలిపారు..

**సీతారామచంద్ర స్వామిని దర్శించుకున్న మల్కాజిగిరి ఎంపీ మాజీ ఈటల రాజేందర్**



శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం నిర్వహించిన చంద్ర రథోత్సవం పై కొలువుదీరిన శ్రీ సీతారామచంద్రస్వామి ని మాజీ మంత్రి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ దర్శించుకున్నారు.. నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో పాడిపంటలతో సస్యశ్యామలంగా హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని మొక్కుకున్నట్లు తెలిపారు. వారి వెంట మండల బిజెపి నాయకులు స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలను అందించారు.

**స్వామి వారిని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఇల్లందకుంట బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం చంద్ర రథోత్సవం పై కొలువుదీరిన శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకున్నారు.. ముందుగా వారిని ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు, ధర్మకర్తలు, మండల కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికి శాలవ తో సత్కరించారు.. అపర భద్రాద్రిగా పేరుందిన ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్ర స్వామిని దేవస్థానం కు ఎంతో పురాతన చరిత్ర ఉందని స్వామివారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. బ్రహ్మోత్సవాలను కూడా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ భక్తులకు మంచినీటి సౌకర్యం, వైద్య సౌకర్యం, భక్తులు దర్శించుకునేందుకు క్యూ లైన్ మార్గం చలువ పందిర్లు ఏర్పాట్లు చేయడం పై కమిటీ సభ్యులను అభినందించారు..

**పకడ్బందీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు :**

బ్రహ్మోత్సవాలలో రాష్ట్ర నలుమూలల వివిధ జిల్లాల నుండి భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీతారాముల కళ్యాణం నుండి పెద్ద రథోత్సవం వరకు హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ ఆదేశాల మేరక జమ్మికుంట రూరల్ సి ఐ కిషోర్,ఇల్లందకుంట ఎస్సై రాజ్ కుమార్ పోలీస్ సిబ్బంది తో జాతరలో సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు...



## యువత అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలి

### యువజన కాంగ్రెస్ నాయకుడు లింగాల అజయ్

**కొడిమ్యాల,ఏప్రిల్ 14,(ప్రజాజ్యోతి):**



భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ నాయకుడు లింగాల అజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. తదనంతరం అంబేడ్కర్ విగ్రహం నుండి అంగడిబజార్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ ఆశయ సాధనకు యువత ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు ఎల్.అజయ్,కొత్తూరి సతీష్,పర్లపల్లి జలెందర్,నాగార్జున,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీలు చింపడం అమానుషం

**ధర్మపురి (ఏప్రిల్ 14)ప్రజా జ్యోతి :**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల ప్రజలకు మండల కాంగ్రెస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గొల్లపల్లి మండల కేంద్రంలో గత వారం రోజుల నుండి భారతీయ జనతా పార్టీ నాయకుడు కట్ట మహేష్ అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఫ్లెక్సీలు కొంత మంది కట్ట మహేష్ అనుచరులు సుమారు ఆరు ఫ్లెక్సీలు రాత్రి 7 గంటల సమయంలో ఫ్లెక్సీలు రాళ్ళతో కొట్టి కత్తితో ఫ్లెక్సీలు చింపడం జరిగిందని ఈ దృశ్యాలు ఆలయం వద్ద ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డు కావడం జరిగిందని. ఈ దృశ్యాలను పరిశీలించి పోలీసు స్టేషన్లో లో పిర్యాదు చేయడం జరిగిందని పిర్యాదు చేయడంతో పోలీసులు వారిని పోలీసు స్టేషన్ కు తీసుకురావడం జరిగింది. వారిని విచారించగా కట్ట మహేష్ ఉద్దేశ పూర్వకంగా చింపమని చెప్పాడు అని వాళ్ళు చెప్పడం జరిగింది అని. విషయం తెలుసుకున్న వెంటనే కట్ట మహేష్ వారితో పోలీసు స్టేషన్ కు రావడం జరిగింది. వచ్చిరాగానే అక్కడ ఉన్న దాదాపు 20 మంది కాంగ్రెస్ కార్యకర్తలతో దురుసుగా నానా బూతులు తిడుతూ ఇంటికి వెళ్ళిపోయాడు. వెంటనే అక్కడ ఉన్న కాంగ్రెస్ నాయకులు కట్ట మహేష్ ఇంటి వద్దకు రండి అనడంతో కాంగ్రెస్ నాయకులు ఇంటి వద్దకు వెళ్ళడం జరిగింది. ఇంటి దగ్గరికి వెళ్లినటువంటి కాంగ్రెస్ నాయకులను బూతులు తిడుతూ ఇంటిలోపలి వెళ్ళాడు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సమాచారం తెలుసుకొని పోలీస్ వారికి సమాచారం అందించి తను ఎలాంటి గొడవలు జరగకుండా శాంతియుతంగా మాట్లాడుదాం అని వెళ్లడంతో ఆలోపే అక్కడ ఉన్నటువంటి ఇనుప రాడ్డుతో తన ఇంటి అద్దాలు తానే ధ్వంసం చేసుకొని రాజకీయ ఉనికి కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులను బాదనం చేయడం సరైన పద్ధతి కాదు. మేము చేసే సీసీ రోడ్డు పనులకు,కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పథకం బీజేపీ దే అని తప్పుడు ప్రచారాలు చేస్తూ సీసీ రోడ్లు వేసిన ప్రాంతంలో లో ఫోటోలు దిగి ఇది బీజేపీ రోడ్డే అని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బీజేపీ నాయకులు ఇలాంటి నీచమైన రాజకీయాలు మానుకొనలని అన్నారు. ప్రజాహితం కొరకు తెలంగాణ ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నవోదయ విశ్వవిద్యాలయం నెరేళ్ల గ్రామం కు తీసుకువస్తే బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ నిజామాబాద్ కు తీసుకెళ్లినప్పుడు ఈ బీజేపీ జగిత్యాల నాయకులు ఎందుకు అడ్డుకోలేదు మీకు చిత్త శుద్ధి ఉంటే మండల,జిల్లా బీజేపీ నాయకులు నవోదయ విశ్వవిద్యాలయం ను ధర్మపురి తీసుకువచ్చి సంస్కరవంతమైన రాజకీయం చేయగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి ఏ యమ్ సి చైర్మన్ భీమ సంతోష్,వైస్ చైర్మన్ పూరపటి రాజి రెడ్డి, ఏ యమ్ సి డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి,మాజీ తాజా ఎంపీటీసీ లు,సర్పంచులు,వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.